
# అసమర్థుడు



కుమారి ఆలేటి నాగమణి

'బస్సు గంట లేటు' ఈ వార్త వినడంతోనే నేను 'హతోస్మి...వెళ్ళిన పని అయినట్లే' అని అనుకుంటూ, బంగా బస్సు టికెట్ల కొట్టుకు కొంచెం దూరంలో వున్న బెంచి మీద కూర్చున్నాను.

'కాఫీ తీసుకురమ్మన్నారా బాబూ ?' అంటూ వచ్చాడు హోటల్ కుర్రాడు.

'ఇప్పుడే వద్దు.' అంటూ చేతిలోని పేపరు విప్పాను.

'ఇంత ప్రొద్దున్నే ఎక్కడికిరా ?' అంటూ వచ్చాడు సత్యం. వాణ్ణి చూస్తూనే గతుక్కుమంటూ, వెంటనే సమాధానం చెప్పలేదు, నేను. అంత ప్రొద్దున నేనెక్కడికో అని అడిగే పీడు. నాకెందుకు తటస్థపడ్డాడా ? అన్పించింది. నిజం చెప్పొద్దూ ...చిరాకేసి వాడి మీద బోల్డంత కోపం వచ్చింది. కాని నా కోపం కాదు గదా చిరాకును సైతం వాడి ముందు ప్రదర్శించే ధైర్యం, కనీసం నాకు చిరాకేసిందన్న సత్యం వాడు గ్రహించేలా చేసే తెగువ నాలో లేవు. అందుకే మౌనంగా వుండిపోయాను.

'నువ్వేమిటి ఇలా వచ్చావ్ ?' అన్నాను. 'ఎందుకొచ్చావ్' అని అడగలేక.

'నీ కోసమే!' అన్నాడు తక్కున. గతుక్కుమన్నాను నేను. నేను పట్నం వెడుతున్నట్లు వీడికెలా తెలిసింది ? సరాసరి బస్సు స్టేజీకే వచ్చేశాడు. అంతగా నాతో అవసరం ఏమిటి వీడికి ? యింటికి వెళ్ళి అడిగాడేమో!! ఇంత ప్రొద్దున వెళ్ళి వుంటాడా ? అయినా బస్సు టైము దాటిపోయిందిగా! లేటయింది కాబట్టి తాను కనిపించాడు...బస్సు లేటవుతుందని వీడికెలా తెలుసు ? అని అనుకుంటూ—

'నా కోసమా ?' అన్నాను ఆశ్చర్యపోతున్నట్టు.

'ఊఁ...'

'ఎందుకు ?'

'ఎందుకేమిటి ? కలుసుకోవాలని. కలుసుకొని—చూడాలని. చూసి—మాట్లాడాలని. మాట్లాడి'...అంటూ నా ప్రక్కనే కూర్చున్నాడు. వాడి వాలకం చూసి, బహుశా అప్పు కావాలేమో...అనుకున్నాను.

'నే నిక్కడున్నానని ఎవరు చెప్పారురా ?' అన్నాను. నా ప్రశ్నకు వాడు పక పకా నవ్వేశాడు. ఎందుకు నవ్వాడో అర్థం కాక తెల్లబోయి చూశాను.

'నా కళ్ళు...కాకపోతే ఏమిటోయ్ వెధవ ప్రశ్న ? వెధవ అనుమానం ?' అన్నాడు. వాడి వైపు క్షణంసేపు చూసి తల తిప్పేసుకున్నాను.

'ఇంకా నువ్వు మా యింటి ముందు

...ంచి రాలేదూ?' అన్నాడు.

'ఊహూఁ'... అన్నాను. తల అడ్డంగా ఆడిస్తూ.

'నిజంగా...'

'ఊఁ.'

'ఓహో...నే నింతాక నిద్ర లేని కిటికీలో నుండి బయటకు చూసానురా! అచ్చం నీలాగే...ఎవరో వెదుతుంటే...నువ్వే అనుకున్నాను.' అంటూ నవ్వాడు. 'ఏడ్వలేక పోయావ్' అని అనాలనిపించి ఆగిపోయాను.

'ఇంతకి ఎక్కడికి ప్రయాణం?' వాడి ప్రశ్నకు మరోసారి ఉలిక్కిపడుతూ,

'హైదరాబాద్‌కు వెడుతున్నారా,' అన్నాను.

'ఎందుకూ?' వాడి ప్రశ్నకు సమాధానం చెప్పడం నాకు ససేమిరా యిష్టం లేదు. అందుకే 'కాస్త పనుందిరా' అన్నాను క్లుప్తంగా.

'మళ్లీ ఎప్పుడు వస్తావ్?'

'రేపు సాయంత్రం వరకు వచ్చేస్తారా' అంటూ, వాడి మొహంలోకి చూసి 'ఏం?' అన్నాను. రెండు నిమిషాలు వాడు మౌనంగా వుండిపోయాడు. ఆ తరువాత జేబులు తడుముకొని, హఠాత్తుగా 'పద నేను వస్తున్నాను' అన్నాడు.

'గో...విందా!' అనుకున్నాను మనసులో. వాడు నా వెంట రావడం నాకు బొత్తిగా యిష్టం లేదు. 'ఎందుకు?' అన్నాను అసహనాన్ని అణచుకుంటూ.

'కాస్త పనుంది' అంటూ, నా ప్రశ్నకు సమాధానం, నేను చెప్పినట్టే చెప్పి హోటల్ వైపు లాక్కెళ్లాడు 'టిఫిన్ చేద్దాం పద' అంటూ. బిల్లు వాడే చెల్లించాడు. మళ్లీ వచ్చి బెంచి మీదే కూర్చున్నాం.

'వారం రోజులుగా వెళ్లాలనుకుంటు...



everest/364a/ACW Tel

ద్వారా హైదరాబాద్ వెళ్ళాలని. వీలుకాలేదు. ఇవాళ్టికి కాని' అంటూ ఆలోచన్లో మునిగి పోయాడు.

ఇంతకు వాడికి పట్నంలో పనేమిటో నాకు తెలియదు. అడగాలని వుంది. కాని వాడు మళ్ళీ అదే ప్రశ్న అడిగితే నేను జవాబు చెప్పలేను. అందుకే నేనేమి అడగలేదు. మౌనంగా వున్న నన్ను చూసి, 'మాట్లాడవేంరా ?' అన్నాడు.

'బస్సు గంట లేటు'—అన్నాను నేను. నా మాటలకు వాడు నవ్వి, 'నాకు తెలుసులేరా ఆ సంగతి. హైదరాబాద్ కెందుకేమిటి ?' అన్నాడు. నేను వాడి ప్రశ్న విననట్టు పేపరు విప్పాను.

'ఎందుకో గాని చలంవేసే ఆ ప్రశ్నకు

# అసమర్థుడు

నాకు సమాధానం చెప్పాలనిపించలేదు. చెబితే నాకు వచ్చే నష్టం ఏం లేదు కాని... నన్ను నేనే కించపరచుకున్నట్టుగా ఫీలయ్యి, అసమర్థుడిగా తలవాల్చాల్సి వస్తుంది. చలం నవ్వితే—వాడి నవ్వు. నాకు భయాన్ని పెంచుతుంది ...ఏమిటో పిరికివాడిలా నిలేస్తుంది.

చలం, నేను బి. ఏ. లో క్లాస్‌మేట్సం. వాడు క్లాస్‌మెట్ అయినా వాడితో నాకంత పరిచయం లేదు. స్నేహం అంతకన్నా వుండేది కాదు. ఒకే ఊరివాళ్ళం, మా మధ్య స్నేహం, పరిచయం పెరగకపోవటం ఆశ్చర్యమే !

హాస్టల్‌లో కూడా వాడు క్రింది గదిలో, నేను మేడపైని గదిలో వుండేవాళ్ళం. అయితే మా మధ్య స్నేహం పెరగడానికి అదేమంత పెద్ద అడ్డుగోడ కాదు. కాని వాడంటే మొదటినుండి నాకంత ఇష్టంగా వుండేది కాదు. ముఖ్యంగా వాడితో స్నేహం పెంచుకోవడం, నాకే ఇష్టంగా వుండేది కాదు. అందుకే వాడు పలకరించినా ముభావంగా సమాధానాలు చెప్పేవాణ్ణి. దాని క్కారణం చలం వొట్టి రౌడీ వెధవని, కాలేజి ఎగేసి తిరిగే రకమని కాదు, నేనో బుద్ధిమంతుడినని, రెగ్యులర్‌గా కాలేజికి వెళ్ళే వాడినని కాదు, వాడంటే నాకు భయం అంతే—

చలం చాలా బుద్ధిమంతుడు. తెలివిగలవాడు. ఈ మాట నేనే కాదు, ఇటు కాలేజిలో, అటు హాస్టల్‌లో, ఇంటిదగ్గర తల్లి, స్నేహితులు మెచ్చుకునేవారు. అందరిలో వాడికున్న మంచిపేరు అంతా ఇంతని కాదు.

పోతే—చలానికున్న చురుకుతనం, తెలివి చలాకితనం వగైరాలు నాకులేవు. నిజంగా వాడిగురించి చెప్పాలంటే చాలా వుంది. ప్రతి విషయంలో చలానికి, నాకు చాలా తేడా వుంది. క్లాసులో పుస్తకాల్లోని పాఠాల నుండి, ఆటలవరకు, అటు డిబేట్సులో, ఇటు అమ్మాయిల పరిచయాలు మొదలుకొని స్నేహంవరకు వాడికున్న తెలివి, చొరవ, అపారం. అటు కాలేజీలో, ఇటు హాస్టల్‌లో వాడిపేరు తెలియని స్టూడెంటులేడు. ఇక లెక్చరర్ల సంగతి చెప్పొద్దు. చలం చదివేది బి. ఏనే అయినా, అటు సైన్సు లెక్చరర్లందరికి వీడు తెలుసు. వాడంటే మంచి అభిప్రాయం ఇష్టంకూడా.

నా గురించి చెప్పాలంటే ఏం లేదు. నాలుగేళ్ళు కాలేజిలో చదివినా, నలుగురికైనా నా పేరు తెలుసో తెలియదో నాకు తెలియదు. ప్రతిసారి అత్తెసరు మార్కులతో ప్యాసయ్యేవాణ్ణి. నాలో చెప్పుకోదగ్గ ప్రత్యేకత.. వొట్టి పిరికితనం మాత్రమే. అంతే—

ఈ పిరికితనమే ఫైనలియర్‌లో వుండగా నా ప్రాణం మీదికింత పనిచేసింది. సమయానికి చలం ఆదుకున్నాడనే చెప్పాలి మరి. ఆ తరువాత మామధ్య 'ఒరే' అనుకునేలా సన్నిహితత్వం ఏర్పడింది. అయితే — అది కేవలం మాటలవరకే వుండిపోయింది నాలో.

## భారతీయ చిత్రకారులు


రచన, చిత్రాలు: కాళిపు సోమరాజు

### శ్యావక్ష చావడా (జననం 1914)

శ్యావక్ష ధాన్జీభాయీ చావడా ఒకానొక మధ్యతరగతి కుటుంబంలో జన్మించేరు. బొంబాయి, లండన్, ప్యారిస్‌లలో చిత్రకళాభ్యాసం చేసేరు.

నృత్యభంగిమలో వీరు చిత్రించిన నర్తకిని చూసి వీరిపై ఫ్రెంచి చిత్రకారుడైన లాత్రెక్ ప్రభావం ఉందనే అభిప్రాయం చాలామంది చిత్రకారులకు కలిగింది. కాని వీరు తమ ప్రత్యేకతను సాధికారంగా నిలబెట్టుకొన్నారు. అయితే ఒక్కవిషయం మాత్రం నిజం. వీరు కూడా లాత్రెక్‌లాగే నృత్య స్కెచ్‌లు చాలా గీసేరు.

రష్యాలో ప్రసిద్ధ చిత్రకారుడైన బొల్ష్ శిష్యుడు పోలిన్ తో కలిసి కొన్నాళ్ళు వీరు అధ్యయనం చేసేరు.



ఈనాడు వీరి చిత్రాల్ని చూసి చిత్రకారులు ఈర్ష్య పడతారు. అదే వీరి చిత్రకళా ప్రతిభకు నిదర్శనం. వీరి రేఖలలో లయ, స్పందన, ప్రాణం ఉంటాయి.

వింటేకొరకే ఆనాటి సరిపాటునతో, చలం అంటే నాకు గౌరవంతోపాటు మరి కాస్త భయం, పెరిగిపోయాయి.

సుజాతఅంటే నాకు చచ్చేంతఇష్టం. మీరు ప్రేమ అని అనుకుంటే నాకేం అభ్యంతరం లేదు. నేనుమాత్రం ప్రేమ అని అనను. విషయం తెలిస్తే మీరు అనరేమొ. సుజాత అంటే నాకు ప్రేమే అయితే పెళ్ళిచేసుకునే వాణ్ణి. కాని నేను చేసుకోలేదు మరి. అందుకే అంటున్నాను ఆవిడంటే నాకిష్టం. అంతే —ఈ విషయం నాకు తప్ప మరెవ్వరికీ తెలీదు. సుజాత అందంగా వుండదు. సామాన్యంగా వుంటుంది. ప్రత్యేకంగా ఆమెలో నన్ను ఆకర్షించింది ఆమె మూగస్వభావం. ఎవ్వరితో ఎక్కువ మాట్లాడేది కాదు. ఎప్పుడో కాని నవ్వేదికాదు. కాని ... చాలా తెలివిగల అమ్మాయి. టర్మ్ పరీక్షలన్నిటిలో చలం తరువాత మంచిమార్కులు సంపాదించేది ఒక్క సుజాతే. వాళ్ళ మార్కులు చూస్తుంటే బహుశా ఇద్దరు పోటీపడి చదువుతారేమొ అన్పించేది.

సుజాత అంటే నాకు మరీ ఇష్టం కావడానికి మరోకారణం ఏమిటంటే — సుజాత ఎప్పుడూ మల్లెపువ్వులాంటి తెల్లటి బట్టలు కట్టుకునేది. అయితే 'టినోపాల్ సుందరి' అని పిలిచేవారంతా. అయినా సుజాత పట్టించుకునేదికాదు. బి. ఏ లో మూడు సంవత్సరాలు ఆవిడను ఎప్పుడూ తెల్లటి బట్టలతోనే చూశాను నేను.

'పోనీ...వేరే రంగువి వేసుకోరాదూ?' అని అనాలనిపించేది నాకు. కాని సుజాత ఎవ్వరితో మాట్లాడేదికాదు. ఎప్పుడైనా మాట్లాడినట్టు కనిపిస్తే ప్రక్కనే కూర్చున్న అరుణ, అమలతో.

ఒసారి చలంతో మాట్లాడ్డం చూసిన నేను, చొరవగా, చలంతో, 'ఆవిడలా తెల్ల బట్టలు వేసుకు రాకపోతేనేం?' అన్నాను.

'ఏం?' అన్నాడు చలం నావంక అర్థం కానట్టు చూస్తూ.

'అందరు ఆవిడ్ని అంటుంటారుకదూ!' అన్నాను కొంచెం బాధగా.

'ఆవిడకు లేని బాధ నీకెందుకు? అయినా ఆవిడ ఇష్టం ఆవిడది. ఎవరో ఏదో అన్నారని, తెల్లబట్టలు కట్టుకోవటం మానాలా?' అన్నాడు నవ్వుతూ.

'అది కాదు చలం! అందరు అలా అనుకుంటుంటే బావుండదుకదూ!' అన్నాను నసుగుతూ.


## క్రొత్త నటీ, నట, గాయకులు కావలెను

విశాఖపట్నంలో క్రొత్తగా నిర్మింపబడు "అంబా మూవీ ల్యాండు" లో తీయబోవు చలనచిత్రములలో నటించుటకున్నూ, పాడుటకున్నూ, ఆసక్తి గల స్త్రీ, పురుషులు తమ పేర్లను నమోదు చేయించుకొనుటకు సదవకాశము.

ఒక్క రూపాయి మని ఆర్డరు ద్వారా పంపించినవారికి పూర్తి నిబంధనలు గల పుస్తకము పంపించడమగును.

**అంబా మూవీ ల్యాండు,**

పోష్టు బాక్సు నెంబరు : 117

విశాఖపట్నము—2.



# శాలోఫెన్
## బాధానివారిణి మాత్రలు

అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపు

**తలనొప్పి, ఫ్లూను వెంటనే నిలిపివేయండి! పంటినొప్పి, ఒళ్లునొప్పులని కూడా వెంటనే పోగొట్టండి!**

బజారులోకి తాజాగా వచ్చిన శాలోఫెన్ మాత్రలలోని ఔషధాలు డాక్టర్లు సిఫార్సు చేసేవే.

శాలోఫెన్ ఉన్నచోట బాధ ఉండదు.




FDSAS-1809 TE

# కొన్ని సామాన్య వ్యాధులకు పథ్యా పథ్యములు

## కామిల రోగులకు

కండ్లు, శరీరం పసుపుపచ్చ లేక ఆకు పచ్చ వర్ణము కలిగి తంద్ర, అగ్నిమాంద్యం, నీరసం మొదలగు లక్షణాలు కలిగి ఉండే రోగానికి 'కామెల' 'జాండిస్' లేక 'కామెర్లు' రోగమని అంటారు.

**పథ్యములు.—** ఈ వ్యాధి గల వారు మంచి పాత బియ్యపు అన్నం, గోధుమ అన్నం బార్లీ అన్నం తినవచ్చును కంది, పెసర, మసర వీని పప్పుల, — కట్టు అన్నంలో కలుపుకొని తగుమాత్రం నెయ్యి వేసుకొని తినవచ్చును. చేదుపొట్ల కాయకూర, మామూలు పొట్ల కాయకూర, బీరకాయకూర, బూడిద గుమ్మడికాయకూర, లేత అరటికాయకూర, పాలకూర, పొన్నగంటికూర, చిర్రికూర, తెల్లగలిజేరుకూర, తుమ్మికూర, తినవచ్చును ఉసిరిక పచ్చడి అన్నం తినవచ్చును నీరుల్లి, కస్తూరి కాయలు తినవచ్చును గోయ్యలు తినవచ్చును. వెన్నలో పంచదార కలుపుకొని తినవచ్చును. మేకమాంసం, అడవి జంతువుల మాంసం తినవచ్చును. చీని పంచదార తినడం మంచిది చెరకుపానకం త్రాగవచ్చును వగరుగల పదార్థాలు తినవచ్చును మరిగించి చల్లార్చిన నీరు త్రాగుతుండాలి ఈ రోగం గలవారు కన్నె లేడిపిట్ట లేదా కారండపు లేదా కామిలిపిట్ట మాంసాన్ని తిన్నట్లయితే యీ రోగం శీఘ్రంగా తగుతుంది

**అపథ్యములు —** చల్దన్నం, క్రొత్త బియ్యపు అన్నం, గురుత్వకర విదాహకర పదార్థాలు తినకూడదు నువ్వులపప్పు, వేరు సెనగపప్పులతో చేసే పదార్థాలు తినకూడదు. నూనె పిండి వంటలు తినకూడదు ఆకు కూరలు, ఆవకాయ ఊరగాయ తినరాదు. ఊరుపిండి, తెలకపిండి తినకూడదు సారా, బ్రాంది, కల్లు మొదలగు మత్తుపానీయాలు త్రాగకూడదు మలమూత్రముల వేగాన్ని నిరోధించ కూడదు జబ్బు బాగా తగ్గేటంతవరకూ మైథునం మానెయ్యాలి. అమితంగా చన్నీళ్ళు త్రాగకూడదు. తాంబూలం వేసుకో కూడదు.

## విసర్పి రోగులకు

ఎర్రగా గాని తెల్లగా గాని పొక్కులు శరీరంపై ఒకచోట గుంపుగా లేచి వ్యధతో కూడిన చర్మరోగానికి 'విసర్పి' అనిగాని 'సర్పి' అనిగాని అంటారు

**పథ్యములు:—** ఈ రోగం గలవారు మంచి ప్రాత బియ్యపు అన్నం, గోధుమ అన్నం, బార్లీ అన్నం తినవచ్చును కొర్ర అన్నం, వెదురు బియ్యపు అన్నం కూడా తినవచ్చును. పెసరపప్పు, కందిపప్పు, సెనగపప్పు, మసరపప్పు— వీని కట్టు అన్నంలో కలుపుకొని నెయ్యి వేసుకొని తినవచ్చును. వెన్న తినవచ్చును కాకరకాయకూర, తుమ్మికూర తినవచ్చును ఉసిరిక పచ్చడి తినవచ్చును ఉసిరిక, దానిమ్మ, ద్రాక్ష, ఆపిల్ పళ్ళు తినవచ్చును శరీరానికి చందనం పూసుకోడం వల్ల బాధ తగ్గుతుంది అరణ్య ప్రదేశములలో సంచరించు జింక, కుందేలు మొదలగు వాని మాంసములు తినవచ్చును

**అపథ్యములు:—** క్రొత్త బియ్యపు అన్నం చల్దన్నం యీ వ్యాధి గలవారు తినకూడదు. మినుగులతో చేసే పదార్థాలను, ఉలవలతో చేసే పదార్థాలను తినకూడదు నువ్వుల పప్పుతో చేసే పదార్థాలు తినకూడదు. అన్నంలో నూనె వేసుకో కూడదు వేరుసెనగకాయలు తినకూడదు నూనె పిండి వంటలు తినకూడదు తినే పదార్థాలలో ఉప్పు, పులుపు, కారం బాగా తగ్గించెయ్యాలి విదాహకర పదార్థాలు తినకూడదు. మద్యపానం, ధూమపానం మానెయ్యాలి ఎండలోను, గాలిలోను తిరగ కూడదు మలమూత్రముల వేగాన్ని నిరోధించ కూడదు అతిగా నడవ కూడదు పగటివేళ నిద్రపోకూడదు రోగం బాగా తగ్గేటంతవరకూ మైథునం మానెయ్యాలి దుఃఖం, క్రోధం యిటువంటి మానసికమైన బాధలకు, ఉద్రేకాలకు లోను కాకూడదు.

**సేకరణ: ఆకుండి నారాయణమూర్తి**

'ఆవిడకు బాధున్నప్పుడు ఏవరేమను కుంటే "ం? అంతెందుకు? నువ్విలా క్రాపు దువ్వుకోవటం బావులేదని, పిలక తగిలించు కోమని ఎవరన్నా అంటే చేయగలవా ?' అన్నాడు చలం,

## అసమర్థుడు

విశ్రాంతయ్యాను నేను.

'చెయ్య చేయగలను. అయినా!' అన్నాడు చలం నవ్వుతూ, వాడలా నవ్వుతుంటే నాకు పెగ్గపెరిగి—కారణం ఆ కాలేజిలోని వాళ్ళంతా నా వాలకం చూసి, నవ్వుతూ,

'తాతయ్యలా ఆ ప్యాంటేమిట్రా? ఆ నిండుచేతుల షర్టేమిటి?' అంటూ వెక్కిరించడం, హాయిగా తిరిగే నేను, కూర్చోవడానికే ఇబ్బందిపడే ప్యాంట్లు కుట్టించుకొని, పొట్టి చేతులతో, బిగుతుగా ఆడవాళ్ళ జాకెట్లులాంటి చొక్కాలు కుట్టించుకొని వేసుకోవడం మొదలుపెట్టాను. అందరికి ఏం బాగుందో కాని, నా వరకు మాత్రం ఇబ్బంది పడాల్సివచ్చేది ఆ బట్టలు వొంటిమీద వున్నంతసేపు.

'రాజా! చాలామంది మరొకరి కోసం బ్రతుకుతుంటారు. కొంతమంది తమ కోసం మాత్రమే బ్రతుకుతుంటార్రా! పదిమంది మెప్పుకోసం తమ ఇష్టాన్ని చంపుకొని బ్రతకడం చాలామందికి అలవాటు' అన్నాడు.

నిజం చెప్పొద్దూ. చలంమీద బోల్డంత కోపం వచ్చింది. 'విడనంటే వీడిలా పరోక్షంగా నన్ను అనడందేనికి?' అనుకున్నాను.

'నువ్విలా బ్రతుకుతున్నావురా చలం? విడనంటే నువ్విలా అందర్ని దుయ్యబట్టడం...బావులేదు' అన్నాను. వొళ్ళు మండిపోయి, అసలు నా బాధ అర్థం చేసుకోడేం అన్న కోపంతో.

నామాటలకు చలం పకపకా నవ్వాడు. 'నేను నేనుగా బ్రతుకుతున్నారా! నాకోసం బ్రతుకుతున్నాను. నా కోవకు చెందింది సుజాత. అందుకే అంటున్నాను. నేనెవ్వర్నీ దుయ్యపట్టడంలేదు కేవలం నా అభిప్రాయం చెప్పానంతే—అర్థం చేసుకోవడానికి ప్రయత్నించు' అంటూ నా భుజంతట్టాడు, నేనో తెలివితక్కువ వాడినన్నంత జాలిగా. వాడితో ఎందుకు అన్నానా సుజాత విషయం అంటూ నన్ను తిట్టుకున్నాను.

ఆనాటినుండే చలం అంటే ఓవిధమైన బెరుకులాంటిది ఏర్పడింది అది భయంగా మారడానికి ఎంతోకాలం పట్టలేదు.

ఫైనలియర్ పరీక్షలు యింకా రెండు నెలలున్నాయ్. సుజాత అంటే నాకు ఇష్టం అనినా రూపు మెచ్ ప్రకాశం ఎలా కనిపెట్టాడో కాని, 'ఓ ఉత్తరం రాయకూడదురా రాజా! ఇలా ఆవిడ నామ స్మరణ చేయకపోతే' అన్నాడు.

'ఛ...' అన్నాను నేను నా అభిప్రాయం వాడు కనిపెట్టకూడదని జాగ్రత్తపడుతూ.

'ఛ...ఏమిట్రా నీ బొంద, రాత్రిళ్ళు




## అసమర్థుడు

కలవరిస్తున్నావ్ కూడా' అన్నాడు. పిరికితనానికి తోడు. వాడిమాటలు నమ్మే బలహీనత నాలో వుండడంవల్ల వాడిమాటలు నిజమని నమ్మేసాను. వాడి పోరు భరించలేక, ఓరోజు ఉత్తరం రాయడానికి ఒప్పుకున్నాను.

'రేయ్...ఆవిడకు ఇష్టంలేకపోతే నానా రభస...' భయంగా అన్నాను.

'ఛ.... ఎందుకు అవుతుంది. నువ్వే రాసావన్న గ్యారంటీ ఏమిటి? క్రింద నీపేరు సగం వుండగానే సరిపోతుందా? బోల్డుమంది రాజులున్న ఈ కాలేజీలో ఏ రాజువు నువ్వేనని ఎలా తెలుస్తుందిరా?'

'నా పేరు అసలు రాజే కదురా!'

'అయితే—రాసేవాళ్ళు పూర్తి పేరు రాస్తారట్రా! రాయరు! అందుకని నువ్వు నీ పూర్తి పేరు రాసినా సగం పేరను కొని ఆవిడ నిన్నేం అనదు.'

'అసలు పేరే రాయకపోతేనేం?' అన్నాను నా మాటలకు ప్రకాశం విరుక్కున్నాడు.

'నీకిష్టం అంటూ ఉత్తరం రాస్తున్నావా! మరి ఆవిడకు నువ్వంటే ఇష్టం అనుకో! ఆవిడ జవాబు రాయాలంటే ఎవరికిస్తుంది ఇంతమంది రాజులు...' అంటూ నా మొహంలోకి చూసి, 'ఓరే రాజూ! నీ ప్రాణానికి నా ప్రాణం. ఉత్తరం రాసావన్న సంగతి, ఆవిడకు రాసిందే నువ్వేనని తెలీదురా! నేను హామీ ఇస్తున్నాగా! అంతగా అడిగితే తెలీదని చెప్పొచ్చు'అన్నాడు.

'కాని ప్రకాశం! ఆవిడ వాళ్ళనుమాత్రం ఊరికే...'

'ఛస్! ఊరుకో! రాసినవాడివి నువ్వే ఒప్పుకోనప్పుడు, అసలు ఉత్తరం రాయని వాళ్ళెలా ఒప్పుకుంటార్రా? అసలు ఎవరో తెలీక ఆవిడే ఊరుకుంటుంది' అన్నాడు ప్రకాశం ధైర్యం చెబుతూ.

నేను 'సరే' నన్నాను అతిస్వార్థంగా. వాడు చెప్పినట్లే ఉత్తరం రాసి పోస్టు చేసాను. భయంతో, కత్తిగాటుకు నెత్తురు చుక్కలేకుండా పాలిపోయిన నా మొహం చూసి.

'ఒరేయ్! గుండెవుందికదురా!' అన్నాడు ప్రకాశం ఉత్తరం పోస్టుచేసాకా. వాడా మాట అన్నక్షణంలో, 'నాకు గుండె అనేది వుందా అన్న భయం, వుంటే దిక్కు

దేవా పిల్స్ REGD.
వాడండి ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగారాక పోయిన, బాధతో కూడిన, లేక ఆగిపోయిన బహిష్టుకు
పరిస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టి హాని కలిగించదు.
SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEENU & CO., MADRAS-81

35 సం॥ అనుభవం
వరి బీజము బుడ్డలు బీజకుట్టు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును
రావు అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ సిటీ బస్ డిపో ఎదుట, రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర.
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

ట్రిల్ సిరా
మీ వ్రాతకు వన్నె తెస్తుంది
తయారుచేయువారు:
ఇండస్ట్రియల్ కెమికల్స్ కార్పొరేషన్

ADWAVE-IRC-4 TE

# ఎస్. ఎం. వి. ఎం. పాలీటెక్నిక్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్, తణుకు.

పై అసోసియేషన్, [illegible] క్రింద వివరించిన వివరాలను ఈ పాలిటెక్నిక్‌నకు చెందిన పూర్వ విద్యార్థులందరు తెలియజేయవలసినదిగా కోరబడుచున్నారు.

1. పూర్తి పేరు మరియు అడ్రసు.
2. ఈ పాలిటెక్నిక్ నందు చదివిన కాలపరిమితి.
3. ఇంతవరకు చేసిన ఉద్యోగముల వివరములు.
4. ప్రస్తుత పు హోదా.
5. ప్రస్తుతము జీతము స్కేలు మరియు పొందుచున్న జీతము.
6. శాశ్వతమైన అడ్రసు.

పై వివరములు స్టాటిస్టిక్స్ కొరకై అత్యవసరముగా కావలసి యున్నవి.

జే. పానకాల రావు,
సెక్రటరీ.

## అసమర్థుడు

డుంది?' అనే అనుమానం వచ్చి, సమాధానం తెలియక, నిలువునా నీరుకారిపోయాను.

మూడురోజులు చాలా భారంగా, భయంగా గడిచిపోయాయి.

ఆరోజు ప్రొద్దున కాలేజి కెళ్ళగానే, ఏనాడూ లేనిది. సుజాత నన్ను చూడగానే నవ్వింది. ఒక్కసారిగా గుండె ఝల్లుమంది. ఏమీ తెలియని సందిగ్ధావస్థలో పడి కొట్టుకుంటుంది. ప్రకాశం నామానాకి నన్ను వొదిలి మధ్యాహ్నంనుండి కాలేజి ఎగ్గొట్టి మ్యాట్నీ కెళ్ళాడు.

ఆఖరు పిరియడ్ క్లాసు లేదనడంతో గుండె గుప్పెట్లో పెట్టుకొని, హాస్టల్‌కు గబగబా అడుగులేస్తూ బయలుదేరాను. ఇంతలో చలం పిలిచాడు నన్ను. వెనుతిరిగి చూసిన నా ప్రాణాలు ఎగిరిపోయాయి. దూరాన చెట్టుక్రింద నిలబడి నన్ను పిలిచిన చలం ప్రక్కనే సుజాతను చూస్తూనే భయపడిపోయాను. నిలబడ్డ చోటునుండి కదలలేనేమో. కదిలితే ప్రాణాలు పోతాయేమో నన్నంత భయంవేసి నిలచున్నచోటే బిగుసుకుపోయాను.

చలం నా దగ్గరికివచ్చి చెట్టు క్రింటికి తీసుకుపోయాడు.

'ఈ ఉత్తరం రాసింది మీరేనా?' అంది సుజాత, నేను రాసిన ఉత్తరాన్ని నాకు చూపిస్తూ. అవునని కాని, కాదని కాని, అనడానికి నా పెదవులు సంసిద్ధంగా లేవు. నోట్లో తడారి పోయింది.

'రాజా! నువ్వేనా రాసింది?' అనునయిస్తూ అడిగాడు చలం. చివరికి తలూపాను. సుజాత నమ్మలేనట్టుగా నావైపు చూసింది.

'ఎందుకు రాసారూ?' సుజాత ప్రశ్నకు ఏం సమాధానం చెప్పాలో తోచలేదు నాకు.

'రాజా! నువ్వు ... నువ్వు రాసావా? నిజంగానా?' అన్నాడు చలం. నేను మాట్లాడలేక పోయాను.

'ఒక అమ్మాయికి ఉత్తరం రాయగానే సరిపోదు. ఎదురు పడ్డప్పుడు సమాధానం చెప్పాలి' అన్నాడు కటువుగా — చలం మాటలకు మౌనమే సమాధానమైంది. కాని సుజాత కళ్ళల్లో శీలగా తిరిగిన కన్నీటిని చూస్తూనే నా పిరికి

గుండె చలించిపోయింది!

'క్షమించండి సుజాతగారూ! యింకెప్పుడు యిలాంటిది జరుగదు' అన్నాను. నా మాటలకు ఇద్దరు ఉలిక్కిపడ్డారు.

'నేను చాలా సిల్లీగా ప్రవర్తించాను. క్షమించండి. మీ రంటే నా కుండే ఇష్టాన్ని నాలోనే దాచుకున్నాను. కాని... ప్రకాశం ధైర్యం ... మన్నించండి!' అన్నాను.

'అయితే ప్రకాశం రాయమంటే రాసావా!' అన్నాడు చలం సుజాత వెళ్ళిపోయాకా.

'ఊఁ...'

'ఏం? ఆ ఆలోచన నీకు రాలేదూ?'

'వచ్చినా రాసే ధైర్యం లేదు.'

'ఒకవేళ సుజాత నీ ఉత్తరానికి జవాబిస్తే మళ్ళీ రాసేవాడివా?'

'ఊఁ...'

'ఎంతవరకు? ఈ ఫైనలియర్ పరీక్షలు అయిపోయేవరకు అవనా? ఆ తరువాత?'

నేను మౌనంగా వుండిపోయాను.

'సుజాతను ప్రేమిస్తున్నావా?' చలం ప్రశ్నకు సరియైన సమాధానం నా దగ్గిర లేదు. ఆలోచించసాగాను.

'మరి పెళ్ళిచేసుకోవా?' చలం ప్రశ్నకు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాను నేను. సమాధానం చెప్పేలోగానే, 'మీ అమ్మ నాన్న వాళ్ళు ఒప్పుకుంటారా?' అన్నాడు చలం.

'ఎందుకు ఒప్పుకోరూ?'

'ఎందుకంటే ... సుజాత మీ కులం కాదు. కట్నాలు యిచ్చుకోలేదు' ఉలిక్కి పడ్డ నాకు, ఒక్కసారిగా, పాతికవేల కట్నంతో, నాకోసం రిజర్వు చేయబడ్డ మామయ్య కూతురు కమల గుర్తొచ్చింది. నన్న రూపం గుర్తు కొచ్చి వణికి పోయాను.

'వాళ్ళు ఒప్పుకోకున్నా నువ్వు పెళ్ళి చేసుకోగలవా?'

'ఎలా?' అన్నాను అయోమయంగా.

'ఆ ధైర్యం లేని వాడివి వుత్తరం ఎందుకు రాసావ్? ప్రకాశం ఏదో అన్నాడని ఉత్తరం రాయడం, అమ్మ నాన్న ఒప్పుకోరని పెళ్ళి చేసుకోక పోవడం ... పైగా సుజాతను ప్రేమించానంటున్నావ్.' అన్నాడు.

నేను తల వాల్చుకున్నాను.

'నువ్వొట్టి పిరికి వాడివి రాజా!, వొట్టి చేతకాని వాడివి. కోసం నువ్వు ఏనాడు బతకలేని వాడివి నువ్వు'... అంటూ ఆగి,—

'నీ ఉత్తరం చూసి సుజాత ఎంత బాధ పడిందో తెలుసా? రెండు రోజులుగా నీ బెరుకుతనం. భయం కనిపెట్టి ముందుగా ఉత్తరం రాసింది నువ్వని నమ్మలేసి సుజాత, చివరికి నమ్మి నాతో చెప్పింది. నీ పిరికితనం నాకే కాదు, సుజాతకు తెలుసు కాబోలు! అందుకే ఏమందో తెలుసా?' 'చలం, రాజా వొట్టి పిరికివాడు... ఏమి అనకు' అంది జాలిగా, కాని రాజా!


## పిక్కిలి గొప్ప ప్రజాదరణగల పోటీ

**ఎంట్రీ ఫీజు లేదు.**

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

మీరుకూడా తప్పకుండా ఒక బహుమతిపొందగలరు.

**మొదటి బహుమతి:** ఒక స్కూటర్ వెస్పా లేక ఆల్విన్ రెఫ్రిజరేటర్

**2వ బహుమతి:** ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమేటిక్ కెమెరా లేక రేడియోగ్రాం.

**3వ బహుమతి (100):** టోయో జపాన్ తయారు వెల, 3బ్యాండ్, ఆల్ వరల్డ్ ట్రాన్‌సిస్టర్, వెల రు. 270.

**4వ బహుమతి (10):** టోయో జూనియర్ జపాన్ తయారు వెల 3 బ్యాండ్, ఆల్ వరల్డ్ ట్రాన్‌సిస్టర్ — ఖరీదు రు. 250

**మీరు చేయవలసినది**

పైన చూపబడిన ఖాళీగళ్ళలో 9 (తొమ్మిది) నుండి 24 (ఇరవైనాలుగు) వరకు గల అంకెలను అడ్డముగా, నిలువుగా లేక అయివాలల ఎట్లు కూడినా మొత్తము 66 (అరవైఆరు) వచ్చేట్లు చేయవలెను. ఒక్కొక్క అంకెను ఒకమారు మాత్రం ఉపయోగించవలెను.

ఎంట్రీలను ఫీజు **ఎంట్రీ ఫీజు లేదు.** ఇది ప్రజాదరణ కొరకు నడుపబడు పోటీ. పంపు చేయుటకు **ఆఖరు** తేదీ: 25—9—72. **ఫలితములకు** తేదీ: 31—9—72.

సహాయమునకు రక. 62 మొత్తముగల నమూనా

| | | | |
|---|---|---|---|
| 20 | 10 | 19 | 13 |
| 15 | 17 | 8 | 22 |
| 9 | 23 | 14 | 16 |
| 18 | 12 | 21 | 11 |

నిబంధనలు:— (1) ఎంట్రీల పంపుటకు సాదాకాగితము ఉపయోగించండి. (2) సవరణలు, దిద్దులు వగైరాలు గల ఎంట్రీలు నిరాకరించబడును. (3) ప్రమోటరు తీర్మానము ఖాయమైనది చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఇది యొక్క పైన షరతు. (4) ఎంట్రీలయొక్క సరియైన మాయొక్క అఫీషియల్ సీలు సొల్యూషన్‌తో సరిపోల్చి ఇచ్చితంగా చూడబడును లేదు బహుమతి ఇవ్వబడదు. (5) మొదటి బహుమతి (1) మా అఫీషియల్ సీల్డు సొల్యూషన్‌తో సమంగా నున్నట్లు కనుగొనబడినవారికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి (1) పై మూడు సరిక్రమంగా నున్న ఎంట్రీకి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి (100) మా అఫీషియల్ సొల్యూషన్ ... సమానము ... బడును. (8) నాలుగవ బహుమతి ప్రమోటర్లకు సంతృప్తికరంగా ... బడిన పది(10) ఎంట్రీలకు ... బడును. (9) గెలుపొందిన వారు సదరు బహుమతులను పొందుటకు పోస్టేజి, ప్యాకింగు, లైసెన్సుఫీజు వగైరాలను చెల్లించవలెను. (10) 3 & 4 బహుమతులు పొందినవారు పై ... బడిన ఖరీదులతోకూడా ట్రాన్‌సిస్టర్ ఖరీదులో సగము చెల్లించవలెను. ... పంపుటకు, పోస్టేజికి, ... యుండవలెను. (11) ఎంట్రీలు పంపుటకు 45 పైసల పోస్టల్ ... (12) మా అడ్రసును ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను. (13) ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రం పంపవలెను. (14) కటింగ్సు లేక నిబంధనల కాపీని భవిష్యత్తులో ఉపయోగము కు ఉంచుకోండి.

Director — Contest Department:

**PARKER AGENCIES**

P.O BOX No. 1279, DELHI-6.

నువ్వు వినేడరా ప్రేమించి పెళ్ళి చేసుకోవు; అందుకే పెళ్ళి చేసుకొని ప్రేమించడం నేర్చుకో' అన్నాడు. నేను తలవాల్చుకున్నాను.

ఆనాటి నుండీ ఈనాటి వరకు చలం ముందు నేను తలవాల్చుకునే వున్నాను. కాని ఆనాటికి ఈనాటికి నాకు అర్థం కాని దొక్కటే — సుజాతకు చలం అంటే చాలా ఇష్టం. వాళ్ళిద్దరు పెళ్ళి చేసుకుంటారనుకున్నాను. కాని అలాంటిదేం జరగలేదు. సుజాత ఏమయ్యిందో తెలీదు కాని; చలం మాత్రం మా ఊళ్ళోనే, కలెక్టరాఫీసులో గుమస్తాగా చేరాడు. మూడు సంవత్సరాలు గడిచిపోయాయి. నేను...నేను మాత్రం నాకోసం బ్రతకడం నిజంగా మానుకున్నాను.

మామయ్యకు వ్యాపారంలో నష్టం రావడంవల్ల, కట్నం విషయంలో నాన్నగారు మరీ నిక్కచ్చిగా వుండడంతో; కమల మరొకరి భార్య అయ్యింది. నే నింకా నాన్నగారి వ్యాపారంలో అమ్మకుపోనివాడిగానే మిగిలిపోయాను.

ఇప్పుడు నేను వెళ్ళేది, నాకు తగిన ధర వస్తుందా, రాదా అని తెలుసుకోవడానికే. నా బి. ఏ. డిగ్రీకి, ఉన్న ఆస్తికి, పాతికవేలకు తక్కువకాని కట్నంతో వచ్చే అమ్మాయి వుందిట హైద్రాబాద్‌లో. నాన్నగారు రెండు రోజులు ముందుగానే వెళ్ళారు.

*　　*　　*

'ఒరేయ్! రాజా! బస్సు వచ్చేసిందిరా పద పద' అన్నాడు చలం. నేను ఉలిక్కిపడుతూ లేచాను. బస్సులో కూడా నేను చలంతో సరిగ్గా మాట్లాడలేదు. మాటల్లో నా విషయం పసికట్టేస్తే, వాడి ముందు తల వంచాల్సి వస్తుందని...

'రాజా! రేపు సాయంత్రం యిక్కడే కలుసుకుందాం' అంటూ బస్సు దిగగానే వెళ్ళిపోయాడు చలం.

'హమ్మయ్య' అనుకుంటూ నాన్నగారిని కలుసుకోవడానికి వెళ్ళాను.

ఆ సాయంత్రం నాన్నగారితోపాటు అమ్మాయిని చూడ్డానికి వెళ్ళామనుకున్నాను. కాని నాన్నగారేం మాట్లాడలేదు. మర్నాడు కూడా పలకలేదు.

'సాయంత్రం వెళ్తాను నాన్నా!' అన్నాను.

'అలాగే వెళ్ళు' అన్నాడు నాన్న. నాకేం అర్థం కాలేదు. నన్నెందుకు రమ్మన్నారో తెలియలేదు.

'ఆ అమ్మాయి అంతగా బావుండదురా' అన్నాడు నాన్న నా అనుమానం కనిపెట్టి.

'అదేమిటి ఫోటోలో అంత అందంగా వుంది కదూ?' అనుకున్నాను. నా ఆలోచనలకు స్వస్తి వాక్యం పలుకుతూ.

'సింగినాదం! ఫోటోలో బాగానే వుంది కాని...నాకేం నచ్చలేదు. కట్నం కూడా అంతగా యిచ్చుకోలేరని తెలిసింది, నేనింకా నాలుగు రోజులుండి వస్తాను కాని నువ్వు వెళ్ళు' అన్నాడు. ఏమి అనలేక బయలుదేరాను నేను.

బస్సు స్టేజిలో చలం కలిసాడు.

'వెళ్ళిన పని అయ్యిందిట్రా' అన్నాడు.

'ఊ...' అన్నాను నేను ముభావంగా ఎందుకో నా పిరికితనం నేనే ఒప్పుకోలేక,

'నాన్నగారిదగ్గరికి వచ్చావ్రా! నాకేం వస్తుంటాయ్' అన్నాను.

'నేను వచ్చినపని అయిపోయిందిరా రాజా! వచ్చే నెలలో నా పెళ్ళి' అన్నాడు.

'పెళ్ళా?' అన్నాను నేను.

'ఊం...సుజాత గుర్తుంది కదూ! నిన్న సుజాత నేను రిజిస్ట్రారు ఆఫీసులో అప్లికేషన్‌లు పడేసాం.'

'అదేం?' అన్నాను నేను.

'మామూలే! వాళ్ళ నాన్న; మా అమ్మ ఒప్పుకోవడం లేదు. సుజాతే యింటికి పెద్దమ్మాయి. ఆ తరువాత అబ్బాయికి ఈ మధ్యే ఉద్యోగం దొరికింది. ఆ అబ్బాయికోసమే యిన్నాళ్ళు ఆగాల్సి వచ్చింది. ఇక వాళ్ళ కుటుంబానికి సుజాత అవసరం అంత వుండదు.'

'మరి...మీ అమ్మ...'

'అమ్మకెంతో నచ్చ చెప్పారా వినలేదు. వింటుందని నేను ఓర్పుగా చూసాను యిన్నాళ్ళు. యిక లాభం లేదు. అమ్మ అన్నయ్య దగ్గరికి వెళ్ళిపోతానంది. అసలేం ఏమిటి వెళ్ళిపోయింది. అందుకే...' అంటూ తేలిగ్గా నవ్వేసాడు.

చలం కొద్దిగా అర్థమయ్యాడు.

ఎంత ధైర్యం? అని అనుకుంటూ, 'కట్నం లేకుంటే ఏమిటి నాన్నా' అని అనేందుకు తెగువలేని నేను, చలం ముందు మరోసారి నాన్న వ్యాపారంలో ధర రానిసరుకులా, పిరికితనాన్ని నింపుకొని; నా అసమర్థతను నిరూపించుకుంటూ తల వంచాను.

## రచయితలకు మనవి

### కథలు, వ్యాసాలు :

ప్రచురణకి స్వీకరించబడని తమ వ్రాత ప్రతులని తిప్పిపంపగోరే రచయితలు వ్రాత ప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్ళలు అతికించిన స్వంత చిరునామాకల కవర్లు కూడా పంపాలి. స్టాంపులుమాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాత ప్రతులతోగాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాత ప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరించబడని వ్రాతప్రతుల విషయంలో ఏటువంటి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు.

### నవలలు :

ప్రచురణకి స్వీకరించబడని నవలల వ్రాత ప్రతులు మేమే తిప్పిపంపిస్తాము. వ్రాత ప్రతులతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంపనవసరం లేదు. 100 అరఠావు పేజీల పయిన ఉన్న వ్రాతప్రతులే నవలల క్రింద పరిగణింప బడుతాయి.

### కార్టూన్‌లు:

ప్రచురణకి స్వీకరించబడని కార్టూన్‌ల తిప్పి పంపగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయినంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము. కాని, నాటి విషయమయి ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్లు పంపగలరు.

సంపాదకుడు

ఆంధ్రసచిత్రవారపత్రిక